శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాలు

దశ, వరంగల్ : స్థానిక ఎస్ఆర్ఆర్ తోట శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పూర్తయిన ఏర్పాట్లు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలవ పందిళ్లు తాగునీరు భారీకేడ్లు ఏర్పాట్లు చేసినట్లు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం వర్ల వీరాంజనేయ స్వామి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు ఊరుగొండ సతీష్ కుమార్ తెలియజేశారు ఆలయ ప్రధాన అర్చకులు పాలకుర్తి ఆంజనేయ శర్మ మాట్లాడుతూ ప్రాతస్కాలం శివ అభిషేకం పూజ మొదలుకొని అభిషేకాలు అలంకరణ ఉంటాయని తెలియజేశారు స్వామివారిని దర్శించుకుని భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రతి ఒక్క భక్తునికి శివానుగ్రహం కలగాలని అమ్మవారి ఆశీస్సులు కూడా మెండుగా ఉంటాయని తెలియజేశారు

ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

దశ, స్టేషన్ ఘన్పూర్: జనగాం జిల్లా స్టేషన్గన్పూర్ నియోజకవర్గ మున్సిపాలిటీ పరిధిలోని విజయం సాధించడంలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి. అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు.ప్రతిపక్షాలకు స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఓటతోనే తగిన బుద్ధి చెప్పారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మొట్ట మొదటి స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికలలో భారీ విజయాన్ని నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి. 18స్థానాలకు 13స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయదుందుంబి మోగించింది. దింతో ఘనపూర్ మున్సిపాలిటీ జై కాంగ్రెస్ నినాదాలతో మారుమోగింది. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంబరాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది. విజయం సాధించిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో 18వార్డులకు 13వార్డులలో విజయం సాధించి సంపూర్ణ మెజారిటీతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 70శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 72శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు.

ఈ గెలుపుతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట, కడియం శ్రీహరి వెంటే ఉన్నారనే విషయం స్పష్టం అయిందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, వ్యక్తిగత ఆరోపణలు చేసిన చేసినా మున్సిపాలిటీ ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు.

ఇక నుండి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోనని స్పష్టం చేశారు. నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలా ముందుకు వెళ్ళానున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. అవినీతి, అక్రమాలు లేని పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు సీఎం రేవంత్ రెడ్డి ని ఒప్పించి మరో 50కోట్ల నిధులు మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రానున్న రెండేళ్లలో 100కోట్లతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తానని స్పష్టం చేశారు. అలాగే ప్రతీ వార్డులో అభివృద్ధి పనులకు 2కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో అడిగిన వేంటేనే నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఘనపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం విశేష కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించిన మున్సిపాలిటీ ప్రజలకు, హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గెలుపు సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు

దశ భూపాలపల్లి: మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతమైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు రంగులు చల్లుకొని, బాణసంచ కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నిజాయితీతో కూడిన ప్రజాపాలన ముందు ప్రతిపక్ష పార్టీల కుట్రలు తేటతెల్లమయ్యాయి రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాలన మెచ్చిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అహంకారం తగ్గించుకుని, మంచి సలహాలు ఇస్తూ అభివృద్ధికి కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారేపల్లి రవీందర్,చిట్టి రెడ్డి రాజిరెడ్డి చిందం రవి,నిమ్మల రమేష్, పోతు కృష్ణమూర్తి,మస్కా కుమారస్వామి, తిరుపతి, ఎడ్ల సుధాకర్, రఫీ, రాజకుమార్ శంకరాచారి, వీరన్న,మార్కండేయ తదితరులు పాల్గొన్నారు

ఈ విజయం కాంగ్రెస్ పార్టీదే కాదు... స్టేషన్ ఘనపూర్ ప్రజల విజయం

దశ స్టేషన్ ఘనపూర్: జనగాం జిల్లా స్టేషన్గన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో స్టేషన్గన్పూర్ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ గడ్డ కాంగ్రెస్ అడ్డా అని మరోసారి రుజువైంది స్టేషన్ఘనపూర్ లో కడియం మార్క్ మున్సిపాలిటీ అభివృద్ధికే ప్రజలు ఓటు వేశారు మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తా స్టేషన్ ఘనపూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దాం స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ. డా. కడియం కావ్య స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన వార్డు సభ్యులకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం సంతోషకరమని ఎంపీ అన్నారు. స్టేషన్ ఘనపూర్ గడ్డ కాంగ్రెస్ అడ్డా అని మరోసారి రుజువైందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికే ప్రజలు ఓటు వేశారని, ఈ విజయం ప్రజల ఆశలు-ఆకాంక్షలకు నిదర్శనమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న సంక్షేమ-అభివృద్ధి పాలనకు ప్రజల మద్దతే ఈ విజయం అని ఎంపీ అభిప్రాయపడ్డారు.

స్టేషన్ ఘనపూర్ అభివృద్ధికి కడియం మార్క్ కొనసాగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు గెలిచిన వార్డు సభ్యులతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. స్టేషన్ ఘనపూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీదే కాదు... స్టేషన్ ఘనపూర్ ప్రజల విజయం అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

లారీ బోల్తా.. ఒకరు మృతి

దశ , పరకాల: ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన శాయంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన కొలగాని దేవేందర్ అను వ్యక్తి లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు రోజు మాదిరిగానే కాజీపేటకు కిరాయికి వెళ్లి తిరిగి గోవిందాపూర్ గ్రామ శివారులో బాలాజీ రోబో శాండ్ కి వెళుతున్న క్రమంలో ఈరోజు తెల్లవారుజామున మందారిపేట గ్రామ శివారులోని గుట్టల వద్దకి చేరుకోనేసరికి పొగ మంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి సడన్ బ్రేక్ వేయడంతో అదుపు తప్పి లారి బోల్తా పడగా, డ్రైవర్ లారి క్రింద పడి తీవ్ర గాయాలు కాగా, బాలాజీ రోబో శాండ్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న నిమ్మల సంతోష్, జలిగపు నాగరాజులు చూసి వెంటనే 108 ఫోన్ చేసి అతడిని అబులేన్సు లో పరకాల లోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతు చనిపోయినాడు అని మృతుడి తల్లి కొలగాని రమ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జక్కుల పరమేశ్వర్ తెలిపారు

భద్రకాళి లేడీస్ ఎంపోరియం ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నవీన్ రాజ్

దశ వరంగల్ : వరంగల్ తూర్పు 23 డివిజన్ కాంగ్రెస్ నాయకుడు మండల సురేష్ కు సంబంధించిన భద్రకాళి లేడీస్ ఎంపోరియం నూతన షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్ పాల్గొన్నారు నూతన షాపు ప్రారంభించి వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో స్థానిక 22 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ స్వామి పాల్గొన్నారు నవీన్ రాజ్ బసవరాజు కుమార్ ను మండల సురేష్ శాలువాతో సన్మానించడం జరిగింది... ఈ కార్యక్రమంలో 23 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం సత్యనారాయణ మరియు 23వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్స్ చిప్పవెంకటేశ్వర్లు కొక్కుల సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించారు

దశ వర్ధన్నపేట: వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినా, కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించడం అన్యాయమని వెంటనే రీకౌంటింగ్ నిర్వహించి అసలు విజేతను ప్రకటించాలనీ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సంబంధిత ఆర్వోను కోరగా రీకౌంటింగ్ తిరస్కరించారు దానితో వరంగల్ఖమ్మం జాతీయ రహదారిపై కార్యకర్తలతో ధర్నా చేశారు కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాటలు జరిగి ఒకింత ఉత్కంఠ పరిస్థితి నెలకొంది వెంటనే రీకౌంటింగ్ జరిపించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను కోరిన వారు స్పందించలేదని వారు తెలిపారూ ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ నాగుర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

దశ, హనుమకొండ: మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించవద్ద వరంగల్ కమిషనరేట్ పోలీసులు ఆదేశించారు. ప్రస్తుతం కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నందున, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విజేతలు తమ సంబరాల కోసం మరో రోజును కేటాయించుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

మలక్ పేట లో ట్రాఫిక్ సేఫ్టీ అవగాహనా కార్యక్రమం

దశ, హైదరాబాద్: నేషనల్ రోడ్డు సేఫ్టీ - ట్రాఫిక్ పోలీసుల అవగాహనా కార్యక్రమంలో భాగంగా నేషనల్ రోడ్డు సేఫ్టీ సందర్భంగా మలక్ పేట్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, అలాగే మనిషి విలువైన జీవితం గురించి ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ సిగ్నల్స్ను కచ్చితంగా పాటించాలి. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదు. సీట్బెల్ట్ ధరించడం తప్పనిసరి. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం. ఓవర్ స్పీడ్, సెల్ ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారి

తీస్తాయని అన్నారు. ట్రాఫిక్ నియమాలు మన భద్రత కోసమే రూపొందించబడ్డాయి. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి కారణమవుతుంది. కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచూస్తుంటారు — కాబట్టి సురక్షితంగా ఇంటికి చేరుకోవడం మన బాధ్యత. డబ్బు, వస్తువులు తిరిగి సంపాదించవచ్చు. కానీ ఒకసారి కోల్పోయిన ప్రాణం తిరిగి రాదు. ప్రతి వాహనదారుడు తన ప్రాణాన్ని, ఇతరుల ప్రాణాలను గౌరవించాలి. ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు పాంప్లెట్లు పంపిణీ చేసి, రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో మలక్ పేట్, సైదాబాద్ ఏసీపీ, ఇన్స్పెక్టర్స్, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.